
# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

మంగళవారం | 29 జూలై 2025 | పేజీలు 8


- సర్వే నెం.227లో అక్రమ షెడ్డు, నర్సరీపై తహశీల్దార్‌కి అంత ప్రేమెందుకో..?
- ప్రభుత్వ భూమిలో సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డుకు, తహశీల్దార్ నోటీసులు..
- షెడ్డుకు “2024 మే 7న” నోటీసులిచ్చిన తహశీల్దార్ మతీన్ చర్యల ఊసేలేదు..
- అక్రమ షెడ్డు పక్కనుండే రూ.60 లక్షల ప్రభుత్వ నిధులతో సీసీరోడ్డు నిర్మాణం..
- జిల్లా కలెక్టర్, తహశీల్దార్ బాధ్యతా రహితం.?ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డు నిర్మాణం..!
- భారీగా డబ్బులు చేతులు మారాయి అంటూ ప్రచారం..?షెడ్డుపై నేటికీ చర్యలు శూన్యం..!
- రూ.30 వేలకోట్లు విలువైన భూమి 227 రిజిస్ట్రేషన్‌ల “రద్దుపై” కలెక్టర్‌ల నిర్లక్ష్యం..?
- 353.35 ఎకరాల ప్రభుత్వ భూమికి అక్రమార్కుల ఎసరు..
- ధరణీ స్థానంలో.. భూ భారతి అమలు సంతోషమే..!
- 22ఎ నిషేధిత జాబితాలోని 227 రిజిస్ట్రేషన్‌ల “రద్దు ప్రక్రియ” ఎప్పుడు..?
- నిరంతర రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియగా బహుదూర్ పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమి..!



GOVERNMENT OF TELANGANA
(REVENUE DEPARTMENT)

Office of the Tahsil,
Gandimaisamma-Dundigal Mandal.

Dated:07.05.2024.

No.B/528/2024

NOTICE UNDER SECTION 7 OF
A.P. LAND ENCROACHMENT ACT III OF 1905

To
Kum. Gaddam Sahiti Reddy D/o. G.Surender Reddy

Whereas you are reported to be un-authorized occupation of the land specified in the scheduled below, which is the property of Government. You are hereby given notice that if you desire so you may, before 2 days show cause either in person or in writing before me/the Collector why you should not addition to the full assessment on the land under section (3) (1) of the Act to the rate prescribed by or under section 3 (ii) of the act to charged a penalty for such occupation under section 5 of Act III of 1905 or and be subjected to eviction from the land and things deposited there on under section 6 of the said Act.

| Name of Village | Sy. No. and Sub-Division | Description of land | Total extent Ac-gts., | Encroached extent Ac-gts., | Nature of Occupation |
|---|---|---|---|---|---|
| Bahadurpally | 227 | Poramboke | 353-35 | 400 sq. yds (approx) | (01) Shed |

In view of the above the Girdawar of this office are directed to service and to return the served copy.

07/5/24
Tahsildar,
Gandimaisamma-Dundigal Mandal.

9951994277

227లో అక్రమ షెడ్డుకోసం దుండిగల్ తహశీల్దార్ ఇచ్చిన నోటీసు ఇదే..

# నోటీసులిచ్చారు..! చర్యలు మరిచారు..!

## ఏడాది గడిచినా..! అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నట్లు..?

- 2004 నాటి కోర్టు ఉత్తర్వులతో పునః పరిశీలనకై కలెక్టర్‌కి హైకోర్టు ఆదేశం..
- ప్రభుత్వ భూమిని అక్రమార్కులకు కట్టబెట్టే యోచనతోనే చర్యలకు దూరమా..?
- ధరణీ లోపాలతో రిజిస్ట్రేషన్ చేసిన ఇద్దరు కలెక్టర్‌లు, ఇద్దరు తహశీల్దార్‌లు..

సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో తహశీల్దార్ ఏడాది క్రితం నోటీసులిచ్చిన అక్రమ షెడ్డు..



మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 28: ధరణీ తప్పుల తడక అన్నారు.. నిజమే సమస్యలు ఎన్నో తలెత్తాయి..! ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.. ప్రభుత్వ భూములు అక్రమార్కులకు అప్పనంగా కట్టబెట్టేందుకు, ధరణీ చట్టంలోని లోపాలు కూడా పుష్కలంగా ఉన్నాయి..! అందుకు నిదర్శనం 227 పోరంబోకు భూమిని ధరణీ రిజిస్ట్రేషన్‌ల ద్వారా అక్రమార్కులకి కట్టబెట్టడమే..! ధరణీ చట్టాన్ని తప్పుల తడకగా భావించిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం..! ప్రజా అభీష్టం మేరకు, భూ భారతి చట్టాన్ని అమలు చేశారు బాగుంది.. ప్రత్యామ్నాయాన్ని గుర్తించినందుకు ప్రభుత్వానికి అభినందనలు తెలియజేయాలి..! ఈ లోపాలను, సీసీఎల్ఏ కమిషనర్ నుండి జిల్లా కలెక్టర్‌లు, తహశీల్దార్‌ల వరకు అందరికీ తెలిసిందే..! అందుకే 25 ఏళ్ళుగా హైకోర్టు పరిధిలో ఉన్నప్పటికీ..! ఇండియన్ అడ్మినిస్ట్రేషన్ (ఐఏఎస్) చదివిన అధికారులు హైకోర్టును ధిక్కరించి..! సర్వే నెం.227 ప్రభుత్వ (పోరంబోకు) భూమిలో 2022 నుండి 2023 వరకు ధరణీ రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ పూర్తి చేశారు..! ధరణీ రిజిస్ట్రేషన్‌లు పట్టా పాసు బుక్కులు, నాలా కన్వర్శన్‌లు జారీ చేయడాన్ని ఏవిధంగా చూడాలి..? అధికార దుర్వినియోగానికి పాల్పడి..? ధరణీ లోపాలను భాగానే వాడుకున్నారని అనుకోవాలా..?




227 ప్రభుత్వ భూమి ఆక్రమణలో భాగంగా, నర్సరీ ఏర్పాటు..

-2లో

## పథకం ప్రకారమే..! భర్త హత్యకు..! భార్య కుట్ర..!

### అక్రమ సంబంధమే ప్రధాన కారణంగా ఆరోపణలు..



దాడికి గురైన రాందాస్ నాయక్..

- నిజాంపేట్ కార్పొరేషన్‌లో డ్రైవర్‌గా విధులు నిర్వర్తించే గోపితో జ్యోతికి పరిచయం..?
- బాధితుడు రాందాస్ నాయక్ భార్య జ్యోతి గోపితో పథకం ప్రకారమే మర్డర్ స్కెచ్..?
- నిందితురాలిని ఇప్పటికీ అరెస్ట్ చేయలేదన్న బాధితుని సోదరుడు రాజు నాయక్..
- మేడ్చల్ జిల్లా దుండిగల్ పియస్ పరిదిలో దారుణం,మానవత్వం మంటగలిపే ఘటన..
- భర్త రాందాస్‌ను చంపేందుకు నలుగురు యువకులతో ప్లాన్ చేసిన భార్య జ్యోతి..
- బౌరంపేట్ లహరీ గ్రీన్‌పార్క్‌లో హత్యకు స్కెచ్.. బీరు బాటిల్లతో దాడి..
- అపస్మారక స్థితిలో పడున్న రాందాస్ మృతి చెందాడని, నింధితులు జారుకున్నారు..
- అర్ధరాత్రి గాయాలతో సోదరునికి సమాచారం ఇచ్చిన రాందాస్ పోలీసులకు ఫిర్యాదు..
- బాచుపల్లి పియస్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ హత్యకు ప్లాన్ దుండిగల్ పియస్ పరిది..
- బాచుపల్లి పియస్‌లో జీరో ఎఫ్ఐఆర్‌తో.. దుండిగల్ పోలీస్ స్టేషన్‌కి కేసు బదిలీ..

-3లో


## ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జైపాల్‌రెడ్డి ఎనలేని కృషి చేశారు

హైదరాబాద్ పెన్ పవర్: నెక్లెస్ రోడ్డులోని కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి స్మారకం వద్ద ఆయన వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, పలువురు నేతలు నివాళి అర్పించారు. ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా

-4లో



# నోటీసులిచ్చారు..! చర్యలు మరిచారు..!


Government of Telangana


Statement of Encumbrance on Property (EC)

Transation Status Survey Number 227/ఆ/1/1/1/1/1/1/1/2 : Survey No/ Sub-division no is marked Prohibited for transaction. Please visit https://registration.telangana.gov.in/openProhibitedProperties.html. To get it deleted , Pl apply to Collector in TM 15 module of Dharani portal i.e. Application for grievance relating to land in prohibited property list. .

Statement of Encumbrance on Agricultural land with Survey number 227/ఆ/1/1/1/1/1/1/1/2 in village of Bahadurpalle Mandal of Gandimaisamma Dundigal District Medchal-Malkajigiri .

| S. No. | Description of property (Survey number, Extent, PPB number) | Transaction date | Name of parties Executants (Ex)/ Claimant (CL) | Nature of Deed/ Transaction ID/ Original Survey No/ Original Extent/ Transacted extent/ Market Value | Tahsildar office/ Document Number/year |
|---|---|---|---|---|---|
| 1 | Pattadar Name :డాక్టర్ రెడ్డీస బయో సైన్సస్ లిమిటెడ్ Khata No : 60291 Survey No : 227/ఆ/1/1/1/1/1/1/1/2 Extent (Ac. Gts) : 32.0600 Passbook No : T06040050388 | 28/06/2023 | Houses/House Sites(Houses/House Sites) (EX) డాక్టర్ రెడ్డీస బయో సైన్సస్ లిమిటెడ్ (DR REDDYS BIO SCIENCES LIMITED) (CL) | Transacted through DDMS Transaction No. : 2201079142 Original survey No - 227/ఆ/1/1/1/1/1/1/1 Original Extent (Ac. Gts) - 76.3600 Transacted Extent (Ac. Gts) - 32.0600 Market Value - | Tahsildar & Jt. Sub Registrar Office Name – Gandimaisamma Dundigal |
| 2 | Pattadar Name :Houses/House Sites Khata No : 30000101 Survey No : 227/ఆ/1/1/1/1/1/1/1 Extent (Ac. Gts) : 76.3600 Passbook No : | 22/06/2023 | Houses/House Sites(Houses/House Sites) (EX) డాక్టర్ రెడ్డీస బయో సైన్సస్ లిమిటెడ్ (DR REDDYS BIO SCIENCES LIMITED) (CL) | Transacted through DDMS Transaction No. : 2201019203 Original survey No - 227/ఆ/1/1/1/1/1/1 Original Extent (Ac. Gts) - 83.3600 Transacted Extent (Ac. Gts) - 7.0000 Market Value - | Tahsildar & Jt. Sub Registrar Office Name – Gandimaisamma Dundigal |
| 3 | Pattadar Name :Houses/House Sites Khata No : 30000101 Survey No : 227/ఆ/1/1/1/1/1/1 Extent (Ac. Gts) : 83.3600 Passbook No : | 22/06/2023 | Houses/House Sites(Houses/House Sites) (EX) డాక్టర్ రెడ్డీస బయో సైన్సస్ లిమిటెడ్ (DR REDDYS BIO SCIENCES LIMITED) (CL) | Transacted through DDMS Transaction No. : 2201079164 Original survey No - 227/ఆ/1/1/1/1/1 Original Extent (Ac. Gts) - 116.3500 Transacted Extent (Ac. Gts) - 32.3900 Market Value - | Tahsildar & Jt. Sub Registrar Office Name – Gandimaisamma Dundigal |
| 4 | Pattadar Name :Houses/House Sites Khata No : 30000101 Survey No : 227/ఆ/1/1/1/1/1 Extent (Ac. Gts) : 116.3500 Passbook No : | 21/04/2023 | Houses/House Sites(Houses/House Sites) (EX) సునీల్ గుప్త (SUNIL GUPTA) (CL) | Transacted through DDMS Transaction No. : 2300034347 Original survey No - 227/ఆ/1/1/1/1 Original Extent (Ac. Gts) - 118.1000 Transacted Extent (Ac. Gts) - 1.1500 Market Value - | Tahsildar & Jt. Sub Registrar Office Name – Gandimaisamma Dundigal |

**227లో ధరణీ రిజిస్ట్రేషన్‌లు చేసిన ఆధారాలు..**


Thu Jan 18 2024 11:13:37 AM

Registration & Stamps Department
Government of Telangana

STATEMENT OF ENCUMBRANCE ON PROPERTY

ApplicationNumber 843539 StatementNumber 15171632

Having searched for a statement giving particulars of registered acts and encumbrances if any, in respect of the under mentioned property
Village: BAHADURPALLE, Survey Number: 227,227/1,

Search has been made in Book 1 and in the indexes relating to 41 years from 01-01-1983 to 17-01-2024 for acts and encumbrances affecting the said property, and that on such search the following acts and encumbrances appear.

| Sl. No. | Description of the Property | Registration Date Execution Date Presentation Date | Nature of Deed Market Value Consideration Value | Name of Parties Executant (EX) & Claimants (CL) | Vol/Pg No. CD No. Doct No./Year [Schedule No.] SRO |
|---|---|---|---|---|---|
| 1/7 | VILL /COL: BAHADURPALLE/BAHADURPALLY VILLAGE , BAHADURPALLY X ROAD, M W-B: 0-0 SURVEY: 227/1 228PLOT: 280 EXTENT: 320SQYds Boundaries[N]: PLOT.NO.281 [S]: 40' WIDE ROAD [E]: PLOT.NO.242 [W]: 30' WIDE ROAD Link Doct 1450/2007 of SRO 1504 Link Doct 443/2007 of SRO 1504 | (R) 08-01-2024 (E) 08-01-2024 (P) 08-01-2024 | 0101 Sale Deed Mkt. Value Rs. 2240000 Cons. Value Rs. 2240000 | 1.(EX)VALLAKATI NARAYANA 2.(EX)C BALAIAH 3.(CL)UPPALAVENKATA NARAYANA | 0/0 294/2024 [1] of SRO MEDCHAL (R.O) (1504) |
| 2/7 | VILL /COL: BAHADURPALLE/BAHADURPALLY VILLAGE , BAHADURPALLY X ROAD, M W-B: 0-0 SURVEY: 227/1 228PLOT: 334 EXTENT: 320SQYds Boundaries[N]: 30' WIDE ROAD [S]: PLOT.NO.328 [E]: PLOT.NO.333 [W]: PLOT.NO.335 Link Doct 5449/1981 of SRO 1510 Link Doct 5879/1981 of SRO 1510 Link Doct 6590/1981 of SRO 1510 Link Doct 7720/1981 of SRO 1510 Link Doct 5557/1981 of SRO 1510 Link Doct 4776/1981 of SRO 1510 Link Doct 2273/1981 of SRO 1510 | (R) 08-01-2024 (E) 08-01-2024 (P) 08-01-2024 | 0101 Sale Deed Mkt. Value Rs. 2240000 Cons. Value Rs. 2240000 | 1.(EX)M/S.SRI SAINATH CO-OP HOUSING SOCIETY LTD REP BY:-BODDU RAVI SHANKAR RAO PRESIDENT) 2.(EX)NADELLA VENKATESWARARAO SECRETARY) 3.(CL)D JAWAHAR BABU | 0/0 293/2024 [1] of SRO MEDCHAL (R.O) (1504) |
| 3/7 | VILL /COL: BAHADURPALLE/BAHADURPALLY VILLAGE , BAHADURPALLY X ROAD, M W-B: 0-0 SURVEY: 227/1 228PLOT: 331 EXTENT: 476SQYds Boundaries[N]: 30' WIDE ROAD [S]: PLOT.NO.330 [E]: NEIGHBOURS LAND [W]: PLOT.NO.332 Link Doct 5449/1981 of SRO 1510 Link Doct 5879/1981 of SRO 1510 Link Doct 6590/1981 of SRO 1510 Link Doct 7720/1981 of SRO 1510 Link Doct 5557/1981 of SRO 1510 Link Doct 4776/1981 of SRO 1510 Link Doct 2273/1981 of SRO 1510 | (R) 08-01-2024 (E) 08-01-2024 (P) 08-01-2024 | 0101 Sale Deed Mkt. Value Rs. 3332000 Cons. Value Rs. 3332000 | 1.(EX)M/S.SRI SAINATH CO-OP HOUSING SOCIETY LTD REP BY:-BODDU RAVI SHANKAR RAO PRESIDENT) 2.(EX)NADELLA VENKATESWARARAO SECRETARY) 3.(CL)PS V PRASAD | 0/0 292/2024 [1] of SRO MEDCHAL (R.O) (1504) |
| 4/7 | VILL /COL: BAHADURPALLE/BAHADURPALLY VILLAGE , BAHADURPALLY X ROAD, M W-B: 0-0 SURVEY: 227/1 228PLOT: 332 EXTENT: 320SQYds Boundaries[N]: 30' WIDE ROAD [S]: PLOT.NO.330 [E]: PLOT.NO.331 [W]: PLOT.NO.333 Link Doct 5449/1981 of SRO 1510 | (R) 08-01-2024 (E) 08-01-2024 | 0101 Sale Deed Mkt. Value Rs. | 1.(EX)M/S.SRI SAINATH CO-OP HOUSING SOCIETY LTD REP BY:-BODDU RAVI SHANKAR RAO PRESIDENT) 2.(EX)NADELLA VENKATESWARARAO | 0/0 291/2024 [1] of SRO MEDCHAL (R.O) |

**227 ప్రభుత్వ భూమిలో, అధ్యక్షుడు రవిశంకర్ 5 ప్లాట్‌ల విక్రయానికి సంబంధించిన ఈసీ..**







**227 ప్రభుత్వ భూమిలోని సాయినాథ్ సొసైటీ ప్లాట్‌ల పేరిట..! ప్రభుత్వ భూమిలో ప్లాట్‌లు నేటికి క్రయవిక్రయాలపై మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నిరంతర రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ కొనసాగటం విశేషం..! ఈ వ్యవహారంలో రూ. కోట్లు చేతులు మారితున్నాయని ఆరోపణలు..? అందుకు ప్రత్యేక ఉదాహరణగా మేడ్చల్ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో నేటికీ పెండింగ్ రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ చెప్పవచ్చు.. 2024 మే 7వ తేదీన దుండిగల్ తహశీల్దార్ మతీన్ ఓ అక్రమ షెడ్డుకు ఇచ్చిన నోటీసులోనూ 353.35 ఎకరాలు పోరంబోకు భూమిగా పేర్కొన్న తహశీల్దార్ మతీన్ నేటికీ షెడ్డుపై చర్యలు మాత్రం శూన్యం..హాస్యాస్పద విషయం ఏమిటంటే దుండిగల్ తహశీల్దార్ మతీన్ నోటీసులు ఇచ్చిన సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డు పక్కనుండే ప్రభుత్వ నిధులతో, ప్రభుత్వ భూమిలో కబ్జాదారులకు, భవిష్యత్తు కబ్జాల ప్రోత్సాహానికి రూ.60 పంచాయితీరాజ్ నిధులతో(ఎస్‌డిఎఫ్) సీసీరోడ్డు నిర్మాణం చేపట్టడం, జిల్లా అధికారులను అభినందించక ఉండలేము..**

-

2 పేజి

తరువాయి

బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలోని సాయినాథ్ సొసైటీ సభ్యులు 2001 లో "రెవెన్యూ ఎన్‌వోసి" కోసం అప్పటి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ "సీసీఎల్‌ఏ" కమిషనర్‌కి ప్రతిపాదనలు పంపించారు.. కానీ సంబంధిత 227 పట్టా భూమిగా ఎక్కడా రికార్డులు ఉన్న దాఖలాలు లేవని..! 1938 ఫసిల్, 1951-52 లోనూ సేత్వార్ పహాణీ, 1955-58 వరకు సెసలా పహాణి ప్రకారం ప్రభుత్వ పోరంబోకు భూమిగానే ఉందని..! సీసీఎల్‌ఏ కమిషనర్ "రెవెన్యూ ఎన్‌వోసి" తిరస్కరించారు..,2004 హైకోర్టు ఆదేశాలతో, జాయింట్ కలెక్టర్ విచారణ 2009 సెప్టెంబర్ 9న కూడా ప్రభుత్వ భూమిగానే జేసి జగన్మోహన్ ఐఏఎస్ ప్రొసీడింగ్ జారీచేశారు.. అంతా కలుపుకుని దాదాపు 25 ఏళ్ళుగా హైకోర్టు పరిధిలో ఉన్న 353.35 ఎకరాల పోరంబోకు భూమిని..! ధరణి లోపాలతో బహుదూర్‌పల్లి సర్వే నెం.227 లో సీసీఎల్‌ఏ కమిషనర్, మేడ్చల్ జిల్లా కలెక్టర్‌ల సమన్వయంతో 2022 నుంచి 2023 వరకు సుమారు 200 ఎకరాలు అక్రమంగా ధరణీ రిజిస్ట్రేషన్‌లు చేశారు.. "నోషన్ ఖాతా" పేరుతో, గజాల్లో ఇండ్ల ప్లాట్లుగా, నిషేధిత జాబితాలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని, గుంటల్లోకి మార్చి, వ్యవసాయ భూమిగా ధరణీ రిజిస్ట్రేషన్‌లతో, పట్టా పాసు బుక్కులు, జారీచేసిన దుండిగల్ గండిమైసమ్మ మండల రెవెన్యూ అధికారులు.. 4-5 నెలల్లోనే మళ్ళీ గజాల్లోకి మార్చి నాలా కన్వర్షన్‌లు చేయడం గమనార్హం..! కన్వర్షన్‌లకు రూ.17 కోట్లు ప్రభుత్వానికి చెల్లించినట్లు సమాచారం.. ధరణీ లోపాలతో రిజిస్ట్రేషన్ చేశారు సరే..! భూ భారతి చట్టంతో ఎందుకు రద్దు చేయడం లేదు..?




## కలెక్టర్‌లు తప్పటడుగులు వేశారా..? వేయించారా..?

బహుదూర్‌పల్లి సర్వే నెం.227లో వేలకోట్లు విలువైన ప్రభుత్వ భూమి 353.35 ఎకరాల్లో భారీ కుంభకోణానికి పాల్పడినట్లు తెలుస్తోంది.. రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియను బట్టి ఏం జరిగుతోందో అర్ధమవుతుంది.. కొంచెం ఆలోచిస్తే తప్పుడు అధికారుల బాగోతం తేటతెల్లం అవుతుంది.. బహుదూర్‌పల్లి 227 ప్రభుత్వ భూమి కబ్జాలో కీలంగా మారిన అంశం ఏమిటంటే..? 2000 సంవత్సరంలో "ఎన్‌వోసి" తిరస్కరించిన సీసీఎల్‌ఏ కమిషనర్, 25 ఏళ్ళకు ధరణీ రిజిస్ట్రేషన్‌లకు సూత్రధారిగా వ్యవహరించారా..? హైకోర్టు ఉత్తర్వులతో 2004లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సుదీర్ఘ విచారణ అనంతరం, 2009 సెప్టెంబర్ 9న అప్పటి రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ జగన్మోహన్ రావు ఐఏఎస్ 227 మొత్తం పోరంబోకు భూమిగా ప్రొసీడింగ్ జారీ చేశారు..! అయినప్పటికీ 2022-23లో ధరణీ రిజిస్ట్రేషన్‌లు ఎలా సాధ్యం..? ప్రభుత్వ పెద్దల సిఫార్సులతో ఐఏఎస్ అధికారులను తప్పటడుగులు వేయించారా..? అనుకుంటే పొరపాటే అవుతుంది..! వాళ్ళు చదివింది "ఎల్‌కేజి" కాదు..! "ఇండియన్ అడ్మినిస్ట్రేషన్ సర్వీస్"..! తప్పుచేసిన వాళ్ళు ఎవరైనా..! క్రిమినల్ కేసులు నమోదు చేసి, పీడీయాక్ట్‌లు పెట్టొచ్చు..! కానీ అందుకు విరుద్దంగా వ్యవహరిస్తున్నారు.. ధరణీ స్థానంలో భూ భారతి వచ్చినప్పటికీ.. దుండిగల్ మండలం బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో రిజిస్ట్రేషన్‌లు, ధరణీ రిజిస్ట్రేషన్‌లు రద్దు చేయకపోవడంపై సర్వత్రా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.. దీనికి తోడు 227లో రిజిస్ట్రేషన్‌లు నిరంతర ప్రక్రియగా తయారైంది..

## షెడ్డుపైనే చర్యల్లేవంటే..! కొత్తగా నర్సరీ..!

బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో ఆక్రమణలపై, చట్టపరంగా నోటీసులిచ్చిన రెవెన్యూ అధికారులు..! చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేస్తున్నారు.. మరోవైపు చర్యల జాప్యం వెనుక ముడుపులే కారణమని ఆరోపణలు లేకపోలేదు.. 227 ప్రభుత్వ భూమిలోని సురేందర్ రెడ్డికి చెందిన 400 గజాల్లో అక్రమ షెడ్డుకు "2024 మే 7న" దుండిగల్ తహశీల్దార్ మతీన్ నోటీసులు జారీచేశారు.. "మే 17 వరకు" చర్యలు తీసుకోబోతున్నట్టు సూచించారు..! ఎడాది గడిచినా చర్యల ఊసేలేదంటే ఉన్నతాధికారులే సమాధానం చెప్పాలి.. కొత్తగా బహుదూర్‌పల్లి చౌరస్తాలో "నర్సరీతో" ఓ వ్యక్తికి చెందిన ప్లాటును ఆక్రమించారు.. ఈ విషయంపై దుండిగల్ రెవెన్యూ అధికారులతో పాటు, అడిషనల్ కలెక్టర్, ఆర్డీవోకి ఫిర్యాదు చేసినా చర్యలు మాత్రం శూన్యం.. నోటీసులిచ్చిన అక్రమ షెడ్డుకు, కొత్తగా నర్సరీకి భారీగా ముడుపులు స్వీకరించి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి..

## 227 రిజిస్ట్రేషన్‌ల రద్దుపై.. కలెక్టర్‌ల నిర్లక్ష్యం..?

కొందరు కలెక్టర్‌లను ప్రభుత్వం లూపుహోల్‌లో పెట్టినా వాళ్ళలో మార్పు రావడం లేదని, సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.. బహుదూర్ పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమి అంటూ, ఒకవైపు నేటికీ నోటీసులు జారీ చేస్తున్న రెవెన్యూ యంత్రాంగం..! ధరణీతో అక్రమ రిజిస్ట్రేషన్‌లు చేయడం ఒకవంతైతే..! భూ భారతి అమలుతో అయినా..! నేటికీ రద్దు ప్రక్రియపై, కలెక్టర్‌లు దృష్టి పెట్టక పోవడం విశేషం.. ఒక రాష్ట్ర బడ్జెట్‌లో సగం విలువచేసే.. వేలకోట్లు విలువైన ప్రభుత్వ భూమిని "ఓ సామాజిక వర్గానికి చెందిన" మంత్రితో పాటు జిల్లా అధికారితో 354 ఎకారాలు అక్రమార్కులకు కట్టబెట్టే యోచనతో ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. అందుకోసం ప్రభుత్వంపై గెలవడానికి, అదే ప్రభుత్వ భూమిలో విక్రయించి.. అదికూడా సరిపోదని గజానికో రూ.100-200 వసూళ్ళకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి..! ఆ కోట్ల రూపాయలను అవినీతి అధికారులకు సమర్పించుకుని ప్రభుత్వ భూమిని కొట్టేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు, 227 లో చర్చనీయాంశంగా మారింది..





రాందాస్ భార్య జ్యోతి.. ఫైల్‌ఫోటో..


దాడికి గురైన రాందాస్ నాయక్..

# పథకం ప్రకారమే..! భర్త హత్యకు..!

# భార్య కుట్ర..!


## అక్రమ సంబంధమే ప్రధాన కారణంగా ఆరోపణలు..

- నిజాంపేట్ కార్పోరేషన్‌లో డ్రైవర్‌గా విధులు నిర్వర్తించే గోపితో జ్యోతికి పరిచయం..?
- బాధితుడు రాందాస్ నాయక్ భార్య జ్యోతి గోపితో పథకం ప్రకారమే మర్డర్ స్కెచ్..?
- నిందితురాలిని ఇప్పటికీ అరెస్ట్ చేయలేదన్న బాధితుని సోదరుడు రాజు నాయక్..
- మేడ్చల్ జిల్లా దుండిగల్ పియస్ పరిదిలో దారుణం,మానవత్వం మంటగలిపే ఘటన..
- భర్త రాందాస్‌ను చంపేందుకు నలుగురు యువకులతో ప్లాన్ చేసిన భార్య జ్యోతి..
- బౌరంపేట్ లహరీ గ్రీన్‌పార్క్‌లో హత్యకు స్కెచ్.. బీరు బాటిల్లతో దాడి..
- అపస్మారక స్థితిలో పడున్న రాందాస్ మృతి చెందాడని, నింధితులు జారుకున్నారు..
- అర్ధరాత్రి గాయాలతో సోదరునికి సమాచారం ఇచ్చిన రాందాస్ పోలీసులకు ఫిర్యాదు..
- బాచుపల్లి పియస్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ హత్యకు ప్లాన్ దుండిగల్ పియస్ పరిది..
- బాచుపల్లి పియస్‌లో జీరో ఎఫ్‌ఐఆర్‌తో.. దుండిగల్ పోలీస్ స్టేషన్‌కి కేసు బదిలీ..

దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది.. భర్తపై హత్యకు కట్టుకున్న భార్యే కుట్ర పన్నిందని, రక్తపు గాయాలతో బాధితుడే పోలీసులకు ఫిర్యాదు చేశాడు.. మొదట బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిగా భావించిన బాధితుడు రాందాస్ ఫిర్యాదు చేశాడు.. ఆతర్వాత దుండిగల్ పియస్ పరిధిలోకి వస్తుందని, జీరో ఎఫ్ఐఆర్‌తో దుండిగల్‌కి బదిలీ చేశారు.. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.. వివరాల్లోకి వెళ్ళితే.. బాధితుడి సోదరుడు తెలిపిన వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా పెద్దగూడెం తండాకు చెందిన నానావత్ రాందాస్ జ్యోతి దంపతులు బాచుపల్లి పియస్ పరిది రాజీవ్ గృహకల్పలో ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటున్నారు.. కుటుంబ కలహాలతో గత మూడేళ్ళుగా ఇద్దరి మద్య దూరం ఏర్పడింది.. పెద్దమనుషుల జోక్యంతో రెండు నెలలుగా కలసి ఉంటూ ప్రగతినగర్‌లో రొట్టెలు అమ్ముకుంటూ జీవిస్తున్నారు.. పరాయి వ్యక్తి మోజులో పడి తన అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్న భర్త రాందాస్‌ను అడ్డు తొలగించుకోవాలన్న కుట్రతో నలుగురు యువకులతో కలిసి భార్య జ్యోతి ప్లాన్ చేసిందని రాందాస్ నాయక్ ఆరోపించాడు.. పథకం ప్రకారమే రాందాస్‌ను మద్యం తాగుదామని పిలిచిన 4 వ్యక్తులు మందు తాగించి బౌరంపేట్ సమీపంలో బీర్ సీసాలతో దాడి చేశారని బాధితుని సోదరుడు తెలిపాడు.. దాడితో రక్తపు గాయాలతో అపస్మారక స్థితిలో పడున్న రాందాస్ నాయక్ మృతి చెందాడని, భావించిన ఆ నలుగురు వ్యక్తులు అక్కడి నుండి పరారయ్యారని తెలిపాడు.. అర్ధరాత్రి మెలుకువ వచ్చిన రాందాస్ రక్తపు గాయాలతో తన తమ్ముడి ఇంటికి చేరుకుని విషయాన్ని సోదరుడు రాజుకి చెప్పినట్లు తెలిపాడు.. దీంతో ఇద్దరు కలసి బాచుపల్లి పియస్‌లో పిర్యాదు చేసారు.. ఘటనా ప్రదేశం దుండిగల్ పియస్‌కి వస్తుందని బాచుపల్లి పోలీసులు, జీరో ఏఫ్ఐఆర్ నమోదు చేసి..! దుండిగల్ పోలీస్ స్టేషన్‌కి కేసు బదిలీ చేసినట్లు తెలిపారు... కేసు నమోదు చేసుకున్న దుండిగల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



మీడియాతో మాట్లాడుతున్న బాధితుడి సోదరుడు రాజు నాయక్..


గాయాలతో రాందాస్ నాయక్..

రోజురోజుకు మానవత్వం మంట కలిసి పోతోంది.. అక్రమ సంబంధాలు బలపడటానికి, అగ్ని సాక్షిగా తాళికట్టిన భర్తను కడతేర్చిన ఘటనలు ఈ మధ్యకాలంలో ఎన్నో చూస్తున్నాం.. మనిషి అనాగరికత నుంచి నాగరికతలోకి అడుగుపెట్టినా.. మనుషుల్లో ఆ మృగత్వం ఇప్పటికీ మిగిలే ఉన్నాయని ఇలాంటి ఘటనలతో స్పష్టమవుతుంది.. భర్తలను కడతేర్చేందుకు మహిళలు ఎంతటి దారుణాలకైనా బరితెగిస్తున్నారు.. అర్ధరాత్రి, మృత్యువు ఒడిలోకి వెళ్ళి, బతికి బయటపడ్డ ఈ రాందాస్ నాయక్ హత్యాయత్నం వెనుక తాళికట్టిన భార్యే ఉండటం బాధాకరం.. మరొకరి మోజులో పడి భర్తను కడతేర్చే ఆలోచన లాంటిదే..! రేపు మరొక వ్యక్తిపై కుట్రలు పన్నకుండా జ్యోతి జీవితం కొనసాగుతుందా..? సాంకేతికత పరిజ్ఞానంతో పాటు.. మానవ సంబంధాలు తెగిపోయాయి.. కాపురం చేయాల్సిన భార్య, భర్త హత్యకు కుట్రలు పన్నుతున్నారు..

దుండిగల్, పెన్ పవర్, జూలై 28:

## ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జైపాల్‌రెడ్డి ఎనలేని కృషి చేశారు

- మొదటి పేజి తరువాయి

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జైపాల్‌రెడ్డి ఎనలేని కృషి చేశారని చెప్పారు. కేంద్రం ఆయనకు భారతరత్న ఇవ్వాలన్నారు. హైదరాబాద్‌కు మెట్రో జైపాల్‌రెడ్డి కృషి వల్లే వచ్చిందని చెప్పారు. దేశం మొత్తం మీద నిజాయతీగా పనిచేసిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన్ను తెలంగాణ మరువదని చెప్పారు

## గవర్నర్ అబ్దుల్ నజీర్ తో జగన్ దంపతుల భేటీ... ఏపీ పొలిటికల్ సర్కిల్స్ లో హాట్ టాపిక్..

**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ అధినేత జగన్ సతీసమేతంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ తో భేటీ అయ్యారు. సోమవారం ( జులై 28 ) ఏపీ రాజ్ భవన్ లో గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు జగన్ దంపతులు. ఇటీవలే అనారోగ్యం నుంచి కోలుకున్న అయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు జగన్. ఏపీలో వైసీపీ నేతలపై లిక్కర్ స్కాం వంటి వరుస కేసులు నమోదవుతున్న వేళ గవర్నర్ తో జగన్ భేటీపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

అయితే.. గవర్నర్ తో భేటీకి రాజకీయ ప్రాధాన్యత లేదని... మర్యాదపూర్వకంగానే జగన్ గవర్నర్ తో భేటీ అయ్యారని అంటున్నారు వైసీపీ శ్రేణులు. ఇదిలా ఉండగా.. గవర్నర్ తో భేటీలో ఏపీ లిక్కర్ స్కాం, రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులపై చర్చ జరిగిందని టాక్ వినిపిస్తోంది.

అంతే కాకుండా ఆదివారం ( జులై 27 ) హైదరాబాద్ లోని భారతి సిమెంట్స్ ఆఫీసులో సిట్ అధికారుల సోదాలు నిర్వహించిన క్రమంలో ఈ భేటీపై రాజకీయవర్గాల్లో ఆసక్తి నెలకొంది. మరి, జగన్ మర్యాదపూర్వకంగానే గవర్నర్ ని కలిశారా.. లేక ఈ భేటీ వెనక రాజకీయ కారణాలేమైనా ఉన్నాయా అన్నది వేచి చూడాలి.

# హైదరాబాద్‌లో చిరుత కలకలం.. రోడ్డు దాటుతుండగా సీసీ కెమెరాలో రికార్డ్.. ఆ ఏరియా వాళ్లు జాగ్రత్త

హైదరాబాద్ లో చిరుత సంచారం కలకలం సృష్టిస్తోంది. గత కొన్నాళ్లుగా హైదరాబాద్ ఔట్ స్కట్స్ లో సంచరిస్తున్న చిరుత పులి.. ఉన్నట్లుండి నగరంలో ప్రత్యక్షం కావడం నగరవాసులను భయాందోళనలకు గురిచేస్తోంది. సోమవారం (జులై 28) తెల్లవారుజామున.. మిలిటరీ ప్రాంతంలో రోడ్డు దాటుతూ కనిపించడం కలకలం రేపింది.



గోల్కొండ ఇబ్రహీంబాగ్ మిలటరీ ప్రాంతంలో రోడ్డు దాటుతూ చిరుత కనిపించింది. చిరుత రోడ్డు దాటుతున్న దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. తారామతి వెనకవైపు ఉన్న మూసి వైపు వెళ్లినట్లు అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. చిరుత పులిని సీసీటీవీలో చూసిన గోల్కొండ పోలీసులు ఫారెస్ట్ అధికారులకు తెలియజేశారు. గోల్కొండ ఇబ్రహీం బాగ్ ఏరియాల్లో చిరుత సంచరిస్తుండటంతో అటుగా వెళ్లే వాళ్లు జాగ్రత్తగా ఉండాలని ఫారెస్ట్ అధికారులు హెచ్చరించారు. రాత్రుల్లో ఒంటిరిగా వెళ్లేవాళ్లు, బైకులపై వెళ్లే వాళ్లు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

గత నాలుగైదు రోజులుగా చిరుత హైదరాబాద్ సిటీ శివారు ప్రాంతాల్లో సంచరిస్తోంది. జులై 23 (బుధవారం) రాత్రి నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో కనిపించింది. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల %జు×రూా% రివర్ ఎడ్జ విల్లాస్ పక్కన కొండపై చిరుత కనపడింది. ఈ ఘటన కలకలం రేపింది. 51 విల్లాస్ యజమాని తన ఇంటిపై నుంచి సెల్ ఫోన్?తో చిరుత పులిని ఫోటో తీశాడు. చిరుత సంచారంతో స్థానికులు బెంబేలెత్తిపోయారు. ఖరీదైన విల్లాలకు కేరాఫ్?గా ఉన్న ప్రాంతాల్లో మంచిరేవుల ఒకటి. గండిపేట్, కిస్మత్ పురా, మోకీలా, తెల్లాపూర్, మంచిరేవుల, కోకాపేట్, నెక్నాంపూర్, ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ సమీప ప్రాంతాల్లో ఖరీదైన విల్లాలు కొనేందుకు నగరంలోని ధనవంతులు ఆసక్తి చూపుతున్నారు. సిటీలో రణగొణ ధ్వనులకు దూరంగా.. ప్రశాంతంగా ఉంటుందని మంచిరేవుల ఏరియాలో విల్లాలు కొనుక్కుని ఉంటుంటే.. చిరుత పులి సంచారం స్థానికులలో భయాందోళన రేకెత్తించింది. నార్సింగి మున్సిపాలిటీ మంచిరేవుల విలేజ్ వ్యాస్ నగర్ క్యాంపస్‌లో కూడా చిరుత జాడను ఎట్టకేలకు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. అధికారులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలకు చిరుత జాడ చిక్కింది. గత కొన్ని రోజులుగా చిరుత ఉన్నట్లు వస్తున్న వార్తల్లో నిజం ఉందని అధికారులు ధృవీకరించారు. ఒక వ్యక్తి ఈ ప్రాంతంలో చిరుతను చూసినట్లు తెలపడంతో అధికారులు ఈ ప్రాంతంలో రెండు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి చిరుత జాడ కోసం వేచి చూశారు. ఎట్టకేలకు గురువారం ఉదయం 7.40 గంటల ప్రాంతంలో అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలకు చిరుత జాడ చిక్కింది. రోడ్డు దాటుతూ చిరుత వెళ్లిన ఆనవాళ్లను గుర్తించారు. దీంతో వెంటనే అధికారులు అప్రమత్తమైయ్యారు. నాలుగు బోన్లు ఏర్పాటు చేయడంతో పాటు మరో ఏడు సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేశారు. చిరుతను పట్టుకునేందుకు బోనుల్లో మేక పిల్లలను ఎరగా పెట్టారు. అయితే ఇప్పుడు గోల్కొండ మిలిటరీ ఏరియాలో కనిపించడం కలకలం సృష్టిస్తోంది.

# బీఆర్ఎస్‌లో 'కమ్మ పంచాది'.. సీఎం రమేశ వ్యాఖ్యలతో డ్యామేజ్.. ఖండించని కేటీఆర్

- ఇప్పటి వరకూ ఖండించని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- జూబ్లీహిల్స్ సెగ్మెంట్?లో ప్రభావితం చేసే సామాజిక వర్గం
- కమ్మోళ్లు వద్దనుకొనే తుమ్మలను వదిలించుకున్నామని కేటీఆర్ చెప్పారన్న అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్
- బీఆర్ఎస్ టికెట్ కమ్మ వాళ్లకే వస్తుందన్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు
- ఓడిపోయిన తుమ్మలను ఎమ్మెల్సీని చేసి మంత్రి పదవి ఇచ్చారన్న నల్లమోతు
- సీసీ ఫుటేజీ బయటపెట్టాలన్న కాంగ్రెస్ నేత కుసుమ కుమార్, బీఆర్ఎస్ నేత నల్లమోతు



**హైదరాబాద్ పెన్ పవర్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ కమ్మ సామాజిక వర్గం అంశం హాట్ టాపిక్ గా మారింది. బీజేపీకి చెందిన అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు కమ్మ సామాజికవర్గం సర్కిళ్లలో చర్చనీయాంశంగా మారాయి. సీఎం రమేశ్ ఇటీవల విశాఖపట్నంలో మీడియాతో మాట్లాడుతూ.. కవిత సహా తమపై విచారణలు ఆపేస్తే బీఆర్ఎస్ ను బీజేపీలో విలీనం చేస్తామంటూ తమ వద్దకు వచ్చారని చెప్పారు. ఇందుకు సంబంధించిన సీసీ ఫుటేజీ కూడా తమ వద్ద ఉందని అన్నారు. అదే తరుణంలో కమ్మోళ్లు చంద్రబాబు వైపు, రెడ్లు రేవంత్ రెడ్డి వైపు చూశారని చెప్పినట్టు తెలిపారు. కమ్మోళ్లు వద్దనుకొనే తుమ్మలను వదిలించుకున్నామని తనతో కేటీఆర్ చెప్పారంటూ సీఎం రమేశ్ తెలిపారు. జూబ్లీహిల్స్ లో ప్రభావితం చేసే ఓటర్లలో కమ్మవారుంటారు. ఈ తరుణంలో కమ్మోళ్ల ఓట్ల అంశం చర్చకు రావడం, కేటీఆర్ కమ్మోళ్లను వదిలించుకుంటున్నామని చెప్పారనటం హాట్ టాపిక్ గా మారింది.

బీఆర్ఎస్ మెర్జర్ విషయాన్ని ఖండించిన కేటీఆర్.. కమ్మోళ్లను తానలా అనలేదని ఎందుకు చెప్పడం లేదని కమ్మ గ్రూప్ ఫెడరేషన్ అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నేత కుసుమ కుమార్ ప్రశ్నిస్తున్నారు. కేటీఆర్ కమ్మ సామాజిక వర్గంపై చేసిన ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ బయట పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. సీసీ ఫుటేజీ ఉందని చెప్తున్న సీఎం రమేశ్.. దానిని ఎందుకు బహిర్గం చేయడం లేదంటున్నారు. తమ సామాజిక వర్గంపై అనవసర ఆరోపణలు చేసిన కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.

హైదరాబాద్ లో తమ సామాజిక వర్గం తక్కువ లేదని, త్వరలో జరగబోయే జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో సత్తా చూపిస్తామంటూ సవాల్ విసురుతున్నారు. పరోక్షంగా నైనా బీ ఆర్ ఎస్ విలీనంను ఖండించిన కేటీఆర్.. తమ సామాజిక వర్గంపై మాట్లాడిన మాటలపై ఎందుకు ఖండించలేదంటున్నారు.

### కమ్మ సామాజికవర్గానికే టికెట్

జూబ్లీహిల్స్ టికెట్ కమ్మ సామాజిక వర్గానికి చెందిన నేతకే బీఆర్ఎస్ కేటాయిస్తుందని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు చెప్పారు. ఎన్టీఆర్ తర్వాత కేసీఆర్ హయాంలోనే కమ్మ సామాజిక వర్గానికి ప్రాధాన్యం దక్కిందంటున్నారు. కేసీఆర్ మాదాపూర్ లో ఐదు ఎకరాలు కమ్మ సంఘం భవనం కోసం కేటాయించారని, తుమ్మల, పువ్వాడ కు మంత్రి పదవులు ఇచ్చారని చెప్పారు. తుమ్మల నాగేశ్వరరావు ఓడిపోతే ఎమ్మెల్సీని చేసి మంత్రిపదవిని ఇచ్చారని చెప్పారు. నామా నాగేశ్వరరావును లోక్ సభ ఫ్లోర్ లీడర్ గా పెట్టారని అంటున్నారు. తాతా మధుకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారని, అదే విధంగా కొండ బాల కోటేశ్వర్ రావుకు ఏడేండ్ల పాటు కార్పొరేషన్ చైర్మన్ గా అవకాశం ఇచ్చారు. కేటీఆర్ కమ్మ సామాజికవర్గం గురించి మాట్లాడారని అనకాపల్లి సీఎం రమేష్ నిరాధర ఆరోపణలు చేశారని, సీసీ ఫుటేజీ ఉంటే వెంటనే బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

# అంచనాలు లేకుండా ఎంట్రీ.. అదరగొట్టి టైటిల్ గెలిచింది : ఎవరీ దివ్య దేశ్‌ముఖ్.. ప్రపంచం చెస్ రంగంలో విప్లవం

**హైదరాబాద్ పెన్ పవర్:**చెస్ అంటే ఇండియా.. ఇండియా అంటే చెస్ అని ప్రపంచానికి చాటిచెప్పిన సమయం ఇది. గ్రాండ్ మాస్టర్లైనా.. వరల్డ్ ఛాంపియన్లైనా చదరంగంలో అది ఇండియాకే సాధ్యం అని నిరూపించిన సందర్భం. చెస్ లో ఇండియాను కొట్టలేరని.. ఒకవేళ ఇండియన్స్ ను గెలవాలంటే అది మరో ఇండియన్ కే సాధ్యమని చాటి చెప్పిన తరుణం. ఇండియా నెంబర్ వన్, వరల్డ్ ఛాంపియన్ అయిన కోనేరు హంపీ పైనే ఒక 19 ఏళ్ల గ్రాండ్ మాస్టర్ దివ్య దేశ్?ముఖ్ గెలిచి చరిత్ర తిరగరాసిన సందర్భంగా స్పెషల్ స్టోరీ.





ఫిడే వరల్డ్ చెస్ ఛాంపియన్?షిప్ ఫైనల్ లో.. ఒకవైపు చెస్ లో కాకలు తీరిన యోధురాలు.. ఇండియన్ నెంబర్ వన్, వరల్డ్ ఛాంపియన్ అయిన కోనేరు హంపీ. మరోవైపు 15వ సీడ్ గా టౌర్నమెంట్ లోకి ఎంట్రీ ఇచ్చి.. అంచనాలు లేకుండా అంచెలంచెలుగా గెలిచి ఫైనల్ చేరిన దివ్య దేశ్?ముఖ్. ఇద్దరి మధ్య పోటీ అంటే హంపీదే పై చేయి అన్నుకున్నారు అందరు. ప్రపంచంలోనే ఎంతో మందిని ఓడించి చెస్ లో దండయాత్రను కొనసాగిస్తున్న కోనేరు హంపీతో పోటీ అంటే మ్యాచ్ ఏకపక్షమే అనుకున్నారు చదరంగం అభిమానులు. కానీ.. 19 ఏళ్ల గ్రాండ్ మాస్టర్.. వరల్డ్ ఛాంపియన్ ను ఓడించి కొత్త ఛాంపియన్ గా చరిత్ర తిరగరాసింది. ఫిడే చెస్ వరల్డ్ కప్ ఫైనల్ ఆద్యంతం ఎంతో ఉత్కంఠతో సాగిన మ్యాచ్ లో చరిత్రలో వరల్డ్ ఛాంపియన్ గా తన పేరు రాసుకుంది విన్నర్ దివ్య దేశ్?ముఖ్. ఫిడే విమెన్స్ వరల్డ్ కప్ ఛాంపియన్ గా 19 ఏళ్ల దివ్య దేశ్?ముఖ్ చరిత్ర తిరగరాసింది. ఫైనల్ లో ఇండియా నెంబర్ వన్, వరల్డ్ ఛాంపియన్ కోనేరు హంపీపై గెలిచి ఇండియా 88వ గ్రాండ్ మాస్టర్ గా రికార్డు సృష్టించింది. జార్జియా లోని బతుమీలో జరిగిన ఫైనల్ లో 15వ సీడ్ గా టౌర్నమెంట్ లోకి ఎంట్రీ ఇచ్చిన దివ్య దేశ్ ముఖ్.. స్టార్ ప్లేయర్ హంపీతో ప్రెజర్ తట్టుకుని విజేతగా నిలిచింది. ప్రపంచంలోనే స్ట్రాంగెస్ట్ ప్లేయర్లను వెనక్కి నెడుతూ ఫైనల్ చేరిన దివ్య గెలుపు.. ఇప్పుడు ప్రపంచ చదరంగంలో కొత్ అధ్యాయంగా నిలిచింది.

**మ్యాచ్ సాగిందిలా:**

ఫైనల్ మ్యాచ్ ప్రేక్షకులలో ఎంతో ఉత్కంఠకు తెరలేపింది. ఇద్దరి మధ్య రెండు డ్రాల తర్వాత.. ర్యాపిడ్ టై బ్రేక్స్ మొదలయ్యాయి. ఫస్ట్ ర్యాపిడ్ గేమ్ లో వైట్ పీసెస్ తో ఆడిన దివ్య మ్యాచ్ ను డ్రా గా ముగించింది. రెండో గేమ్ లో బ్లాక్ పీస్ ఆడుతూ రిమార్కబుల్ విన్నింగ్ నమోదు చేసింది. ఎండ్ గేమ్ లో 19 ఏళ్ల దివ్య వేసే ఎత్తులకు 38 ఏళ్ల హంపీ, అందులో వరల్డ్ ఛాంపియన్.. ప్రెజర్ కు గురైంది. ఆ టెన్షన్ లో హంపీ చేసిన మిస్టేక్స్ ను ప్లస్ పాయింట్స్ గా మలచుకున్న దివ్య.. గ్రాండ్ విక్టరీ నమోదు చేసింది. ఈ గెలుపుతో ఫిడే విమెన్స్ వరల్డ్ చాంపియన్ గానే కాకుండా.. తన కెరీర్ లో ఫైనల్ గ్రాండ్ మాస్టర్ ను సాధించింది.

ఫిడే వరల్డ్ చెస్ ఛాంపియన్ సాధించిన 4వ ఇండియన్ విమెన్ గా దివ్య దేశ్ ముఖ్ నిలిచింది. అదే విధంగా 88వ ఇండియన్ గా మైల్ స్టోన్ కు చేరుకుంది. దివ్య గెలుపుతో ఇండియాలో మరో కొత్త జనరేషన్ రైజింగ్ అవుతున్నట్లుగా భావిస్తున్నారు ప్రేక్షకులు. చెస్ ప్రపంచాన్ని డామినేట్ చేసేందుకు దివ్య ఎంట్రీ ఇచ్చిందని సంబరాలు చేసుకుంటున్నారు. కేవలం 19 ఏళ్లలోనే వరల్డ్ చెస్ చాంపియన్ గా నిలవటం తన అదృష్టంగా చెప్పుకుంది దివ్య.

**దివ్య దేశ్‌ముఖ్ చెస్ జర్నీ:**

దివ్య దేశ్ ముఖ్ మహారాష్ట్రలోని నాగ్ పూర్ లో 2005, డిసెంబర్ 9న జన్మించింది. తల్లిదండ్రులు జితేంద్ర దేశ్ ముఖ్, నమ్రతా దేశ్ ముఖ్.. ఇద్దరూ డాక్టర్లే. చిన్ననాటి నుంచి చెస్ ప్రొఫెషనల్ కోచింగ్ తీసుకుంటూ సూపర్బ్ ట్యాలెంట్ తో ఎదిగింది. దివ్య దేశ్ ముఖ్ విజయాల పరంపరం2023 లో ఏసియన్ కాంటినెంటల్ విమెన్స్ టైటిల్ గెలుపుతో మొదలైంది. ఆ టోర్నమెంట్ లో చివరి నిమిషంలో.. రీప్లేస్ మెంట్ లో వచ్చిన దివ్య.. లోయెస్ట్ సీడ్ లో వచ్చి.. ఏషియన్ కాంటినెంటల్ గెలిచి అందరినీ సర్ ప్రైజ్ చేసింది. ఆ తర్వాత టాటా స్టీల్ విమెన్స్ రాపిడ్ సెక్షన్ లో టాప్ పొజిషన్ సాధించింది. వరల్డ్ చాంపియన్ జు వెన్జున్ ను ఓడించి టాటా స్టీల్ రాపిడ్ సెక్షన్ లో టాప్ ప్లేస్ కు వెళ్లింది. వరల్డ్ అండర్ 20 గర్ల్స్ చెస్ ఛాంపియన్ షిప్ లో 10/11 పాయింట్స్ తో ఫస్ట్ ప్లేస్ సాధించింది. అంతేకాకుండా దివ్య.. ఒలింపియాడ్ లో త్రీ టైమ్ గోల్డ్ మెడలిస్ట్ కూడాను. దివ్య దేశ్ 2021 లో విమెన్ గ్రాండ్ మాస్టర్, 2023 లో ఇంటర్నేషనల్ మాస్టర్, 2025 లో గ్రాండ్ మాస్టర్ గా పలు రికార్డులను తన ఖాతాలో వేసుకుంది.

# సృష్టి హాస్పిటల్ కేసులో దర్యాప్తు ముమ్మరం... పోలీసులు ఫోన్ చేస్తే కట్ చేస్తున్న దంపతులు..





**హైదరాబాద్ పెన్ పవర్:**సృష్టి హాస్పిటల్ కేసులో దర్యాప్తు ముమ్మరం చేశారు పోలీసులు. హాస్పిటల్ నుంచి భారీ సంఖ్యలో ఫైల్స్ సేకరించి వెరిఫై చేస్తున్నారు పోలీసులు. గతంలో %×ఎఖీ% తో పాటు సరోగసి కింద సంతానం పొందిన దంపతుల వివరాలను సేకరించారు పోలీసులు. సృష్టి హాస్పిటల్ ద్వారా సంతానం పొందిన దంపతులు పోలీసుల ఫోన్ రాగానే కట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. సృష్టి వ్యవహారం కలకలం రేపిన క్రమంలో తమ విషయంలో కూడా ఇలాంటి తప్పిదాలు ఎక్కడ బయటపడతాయోనన్న భయంతో దంపతులు ఫోన్లు స్విచ్ఆఫ్ చేస్తున్నట్లు తెలుస్తోంది.సృష్టి హాస్పిటల్ కి సంబంధించి హైదరాబాద్ లోని కూకట్ పల్లి, కొండాపూర్ లో కూడా బ్రాంచ్ లు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు ఆ బ్రాంచ్ ల నుంచి కూడా వివరాలు సేకరించే పనిలో ఉన్నారు. ఇదిలా ఉండగా.. ఈ కేసు విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసుకు సంబంధించి అసలు టెస్ట్ ట్యూబ్ బేబీ పద్దతి జరగలేదని..వేరే వాళ్లకు పుట్టిన బిడ్డను తీసుకొచ్చి దంపతులకు ఇచ్చినట్లు పోలీసులు తేల్చారు. టెస్ట్ ట్యూబ్ బేబీకి దంపతుల నుంచి డాక్టర్ నమ్రత 40 లక్షల వరకు తీసుకున్నట్లు చెప్పారు. ఈ కేసు వివరాలను వెల్లడించిన నార్త్ జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్ ..గోపాలపురం లో ఓ జంట ఇచ్చిన ఫిర్యాదుతో సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ పై రైడ్ చేశాం. ఆన్ లైన్ లో సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ గురించి తెలుసుకుని రాజస్థాన్ కు చెందిన ఓ జంట అప్రోచ్ అయ్యింది. సరోగసి పద్ధతిలో పిల్లలు పుట్టించేందుకు రూ. 30 లక్షలు అవుతాయని డాక్టర్ నమ్రత దంపతులకు చెప్పారు. దీంతో దంపతులిద్దరు విజయవాడ వెళ్ళి అక్కడ శ్యాంపిల్ ఇచ్చారు. సరోగసి కోసం అద్దె గర్భం మోసే మహిళ దొరికింది అని డాక్టర్ చెప్పారు. కొన్ని నెలల తర్వాత బాబు పుట్టాడని ఆ జంటకి చెప్పారు డాక్టర్ నమ్రత. సిజేరియన్ ద్వారా డెలివరీ అయ్యిందని చెప్పి మరో రూ. 10 లక్షలు అదనంగా వసూలు చేశారు. కొన్ని నెలల తర్వాత దంపతులకు బాబు పోలికలు అనుమానాస్పదంగా అనిపించాయి. డీఎన్ఏ టెస్ట్ చేయాలని డాక్టర్ ను అడిగారు. ఇందుకు నమ్రత ఒప్పుకోలేదు. దీంతో దంపతులు ఢిల్లీలో డీఎన్ ఏ టెస్ట్ చేయించారు. మరొకరి డీఎన్ ఏగా తేలడంతో డాక్టర్ నమ్రత ను నిలదీశారు. అయితే దంపతులపై నమ్రత తన కొడుకు జయంత్ తో కలిసి బెదిరింపులకు పాల్పడ్డారు.

వేరే మహిళకి పుట్టిన బిడ్డను తీసుకొచ్చి సరోగసి ద్వారా మీకు పుట్టిన బిడ్డ అని దంపతులను నమ్మించారు డాక్టర్ నమ్రత. ఢిల్లీకి చెందిన ఓ గర్భిణిని ఫ్లైట్ లో వైజాగ్ తీసుకొచ్చారు. అక్కడ డెలివరీ చేశారు..ఆమెకు పుట్టిన బిడ్డను వాళ్లకు ఇచ్చారు. బిడ్డను వద్దనుకున్న ఆ మహిళకు రూ. 90 వేలు ఇచ్చారు. డాక్టర్ నమ్రతపై రెండు రాష్ట్రాల్లో 10 కి పైగా కేసులు ఉన్నాయి. IVF ఫెయిల్యూర్, సరోగసిలో అక్రమాలు వంటి కేసులు నమ్రత పై ఉన్నాయి. ఈ కేసులో ఇంకా చాలా మంది పాత్ర ఉన్నట్లు అనుమానాలు ఉన్నాయి. ఈ తరహా యాక్టివిటీస్ కు పాల్పడితే కట్టిన చర్యలు తీసుకుంటాము. ఈ కేసుల్లో 8 మందిని అరెస్ట్ చేసాము. ఏడుగురిని రిమాండ్ కు తరలించామనని తెలిపారు.

# ఆ 6 రూల్స్‌లో ఒక్కటి వర్తించినా టాక్స్ రిటర్న్ ఫైల్ చేయాల్సిందే! మీకు తెలుసా?

**హైదరాబాద్ పెన్ పవర్:** భారతదేశంలో చాలా మందికి తాము ఆదాయపు పన్ను కట్టాలా అక్కర్లేదా అనే అనుమానం ఉంటుంది. ఒకవేళ కట్టాల్సి వస్తే దానిని ఎలా గుర్తించాలి.. ఏ నిబంధనలు వర్తిస్తే టాక్స్ రిటర్న్ ఫైల్ చేయాలి వంటి అనుమానాలు సహజంగానే వస్తుంటాయి. ప్రస్తుతం ఐటీఆర్ ఫైలింగ్ కోసం సెప్టెంబర్ వరకు గడువు పొడిగించిన సమయంలో ప్రతి భారతీయుడు తెలుసుకోవాల్సిన నిబంధనల గురించి తెలుసుకుందాం..




మీ వార్షిక ఆదాయం రూ. 3 లక్షలకు మించితే పన్ను చట్టాల ప్రకారం ఐటీఆర్ ఫైల్ చేయటం తప్పనిసరి.
మీరు ఎక్కడైనా పొందిన ఆదాయంపై టీడీఎస్ కట్ అయ్యి దానిని తిరిగి క్లెయిమ్ చేసుకోవాలంటే అందుకోసం ఖచ్చితంగా ఐటీఆర్ ఫైల్ చేయాల్సి ఉంటుంది.
మీకు విదేశాల్లో ఏవైనా పెట్టుబడులు లేదా ఆస్తులు ఉన్నప్పుడు వాటి ద్వారా ఆదాయాన్ని పొందితే తప్పకుండా ఐటీఆర్ ఫైల్ చేసి అందులో చూపించాలి.
విదేశీ పర్యటనలకు వెళ్లి రూ. 2 లక్షల కంటే ఎక్కువ అక్కడ ఖర్చు చేస్తే చట్టప్రకారం ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయాల్సి ఉంటుంది.
వార్షికంగా మీరు లక్ష రూపాయలు లేదా అంతకంటే ఎక్కువ కరెంట్ బిల్లు కడుతున్నట్లయితే ఖచ్చితంగా ఐటీఆర్ ఫైల్ చేయాల్సిందే.
ఇక చివరిగా మీరు ఏదైనా ఆస్తులు అమ్మినప్పుడు లేదా పెట్టుబడులపై వాటి ద్వారా మూలధన లాభాలను పొందినప్పుడు టాక్స్ రిటర్న్ ఫైలింగ్ తప్పనిసరి.
పన్ను చట్టం చెప్పిన దానికంటే తక్కువ ఆదాయం ఉన్నా లేదా కేవలం వ్యవసాయం నుంచి మాత్రమే ఆదాయం పొందుతున్నప్పటికీ కొంతరు వ్యక్తులు జీరో రిటర్న్ ఫైల్ చేస్తుంటారు. దీనివల్ల ఎలాంటి నష్టం ఉండదు. వరుసగా మూడేళ్ల పాటు ఐటీఆర్ రిటర్న్ దాఖలు చేసిన వ్యక్తులకు రుణాలను ఇచ్చేటప్పుడు బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలు ప్రాధాన్యత ఇస్తుంటాయి. ఉదాహరణకు హోం లోన్ లేదా కార్ లోన్ వంటివి తీసుకుంటున్నప్పుడు ఐటీ రిటర్న్ సమాచారాన్ని బ్యాంకులు కస్టమర్లను అడుగుతుంటాయి. అందువల్ల పైన సూచించిన నిబంధనలు మీకు వర్తించనప్పటికీ టాక్స్ రిటర్న్ దాఖలు చేయటం తప్పు కాదని గుర్తుంచుకోండి.

# సూపర్ స్మాల్ క్యాప్ స్టాక్.. 29 రోజులుగా అప్పర్ సర్క్యూట్లోనే.. రేటెంతంటే?



**హైదరాబాద్ పెన్ పవర్:** గడచిన ఐదు ట్రేడింగ్ రోజుల నుంచి దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లోనే తమ ప్రయాణాన్ని ముగిస్తున్నాయి. ఈ క్రమంలో ఈక్విటీ మార్కెట్లకు విదేశీ ఇన్వెస్టర్లు దూరంగా ఉండటం.. స్వదేశీ మార్కెట్లలో క్యూ1 ఫలితాల గందరగోళం నష్టాలకు కారణంగా నిలుస్తోంది. అయితే ఇలాంటి సమయంలో ఒక స్మాల్ క్యాప్ స్టాక్ మాత్రం గడచిన 29 రోజుల నుంచి వరుసగా పెరుగుతూ అప్పర్ సర్క్యూట్ తాకటం ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షిస్తోంది. ఐటీ రంగానికి చెందిన ఈ మల్టీబ్యాగర్ స్టాక్ నేడు కూడా మార్కెట్లో 2 శాతం అప్పర్ సర్క్యూట్ తాకి రూ. 52.51 స్థాయికి చేరుకుంది. ప్రస్తుతం కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. వెయ్యి 71కోట్లుగా ఉంది. అక్టోబర్ 2024లో రూ. 5.42 వద్ద తన 52వారాల కనిష్ఠ ధర నుంచి ప్రస్తుతం షేరు 870 శాతం పెరుగుదలను చూసింది. కంపెనీ 52వారాల గరిష్ఠ ధర రూ. 76.18ని ఈ ఏడాది మే నెలలో తాకింది. గత ఏడాది నవంబర్ నుంచి ఈ ఏడాది ఏప్రిల్ మధ్య కాలంలో కంపెనీ షేర్లు ఏకంగా 1000 శాతం రాబడిని అందించి తన పెట్టుబడిదారులను సంపన్నులుగా మార్చింది. ఈ నెలలో ఇప్పటి వరకు స్టాక్ 50 శాతం వరకు పెరుగుదలను నమోదు చేయటం గమనార్హం.

**స్టాక్ ఎందుకు పెరుగుతోందంటే..**

ప్రస్తుతం కార్పొరేట్ కంపెనీలు తమ క్యూ1 ఆర్థిక ఫలితాలను ప్రకటిస్తున్నాయి.

ఈ క్రమంలోనే స్టాక్ స్ప్లిట్ లేదా డివిడెండ్ ప్రకటన ఉండొచ్చనే అంచనాలు ఇన్వెస్టర్లను ఎక్కువగా షేరుపై బెట్టింగ్ వేసేలా ప్రేరేపిస్తోందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది మే నెలలో కంపెనీ స్టాక్ స్ప్లిట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దానికి ముందు 2024లో కూడా ఒకసారి స్టాక్ స్ప్లిట్ నిర్వహించింది. డివిడెండ్ కూడా అందించింది. ఐటీ పరిశ్రమలో పనిచేస్తున్న కంపెనీ 1989లో స్థాపించబడింది. కంపెనీ పేరు గతంలో కొల్లాబ్ క్లౌడ్ ప్లాట్ ఫార్మ్స్. భారత మార్కెట్లో సాంకేతిక పరిష్కారాలను అందిస్తున్న కంపెనీ పెరుగుతున్న టెక్ డిమాండ్ ద్వారా లాభపడుతోంది.

# ఈ బామ్మా మాములు బామ్మా కాదు.. 70 ఏళ్ల వయస్సులో కూడా తగ్గేదేలే..



**హైదరాబాద్ పెన్ పవర్:** చాలా మంది ఇంట్లో పామును చూస్తే అరుస్తారు లేదా పారిపోతారు. కానీ పూణేకు చెందిన ఈ 70 ఏళ్ల శకుంతల సుతార్ అనే బామ్మ ఎవ్వరు ఊహించని పని చేసింది. పాము అంటేనే కాటేస్తుందేమో అని వణుకు పుడుతుంది. కానీ ఆమె ధైర్యంగా దానిని చేతులతో పట్టుకొని మెడలో వేసుకుంది. అవును ఇది నిజమే.
వివరాల చూస్తే పూణేలోని కాసర్ అంబోలి గ్రామానికి చెందిన ఓ బామ్మా చేసిన సాహసమైన వీడియో వైరల్ కావడంతో ఇంటర్నెట్లో తెగ షేర్ అయ్యింది. ఆమె సాహసానికి కారణం ? పాముల గురించి అవగాహన కల్పించడం అలాగే భయాలు పోగొట్టడం.. ఇదంతా పాము ఆమె ఇంట్లోకి వచ్చాక జరిగింది. పాము అనగానే అస్సలు భయపడకుండ, అరకుండ, ఎవరి సహాయం తీసుకోకుండా స్వయంగా ఆమెనే పామును పట్టుకుని చుట్టుపక్కల వారికి చూపించింది. వీడియోలో ప్రజలు షాక్‌తో చూస్తుండగానే ఆమె తన మెడలో పామును వేసుకుంది. అయితే మీరు పామును చూసినప్పుడు భయపడాల్సిన అవసరం లేదు. ప్రతి పాము విషపూరితమైనది కాదు. నిజానికి ఈ పాము ఎలుకలను తింటుంది. ప్రజలు ఎక్కువగా భయం, మూఢనమ్మకాలతో పాములను చంపుతారు, ఇది తప్పు అని చెప్పింది. అయితే ఆమె పట్టుకున్న పాము చిన్నది కాదు చాల పెద్దది. శకుంతల సుతార్ బామ్మా ధైర్యం, సాహసానికి దేశవ్యాప్తంగా నెటిజన్ల ప్రశంసలు అందుకుంది. 70 ఏళ్ల వయసులో కూడా ఆమె పాముల పట్ల అవగాహన కల్పిస్తుంది. సోషల్ మీడియాలో షేర్ చేసిన ఈ వీడియోకు భారీగా లైక్‌లు, వ్యూస్, కామెంట్‌లు వచ్చాయి.

# పాలన గాలికి.. ప్రగతి కాటికి.. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం: కేటీఆర్

- మద్యం దుకాణాలను పల్లెలకు విస్తరించాలన్న కాంగ్రెస్ నిర్ణయంపై కేటీఆర్ ఫైర్
- ఆదాయం కోసం మద్యం అమ్మకాలనే నమ్ముకుందని విమర్శ
- నాడు ప్రగతి బాట పట్టిన తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని ఆగ్రహం




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం అంటూ.. మేజర్ పంచాయతీల వరకే పరిమితమైన మద్యం దుకాణాలను పల్లెలకు విస్తరించాలన్న రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో మద్యం అమ్మకాలపై విమర్శలు చేసిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదాయం కోసం మద్యం అమ్మకాలనే నమ్ముకుందని దుయ్యబట్టారు. నాడు ప్రగతి బాట పట్టిన తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని విమర్శించారు. మద్యం ప్రియుల బలహీనతను రాష్ట్ర ఖజానాకు ఆదాయ వనరుగా మార్చుకునేందుకు కుట్ర పన్నుతుందని మండిపడ్డారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆయన పోస్టు పెట్టారు.

"నాడు కేసీఆర్ పాలనలో పల్లె, పల్లెకు ప్రగతి రథచక్రాలు. ప్రతి చేనుకు నీళ్లు.. ప్రతి చేతికి పని. ఇంటింటికి తాగునీళ్లు.. ఆడబిడ్డలకు తప్పిన ఇబ్బందులు. నాడు ప్రగతిబాట పట్టిన తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని నిందలు. నేడు పల్లె, పల్లెలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి మద్యం ప్రియుల బలహీనతను రాష్ట్ర ఖజానాకు ఆదాయ వనరుగా మార్చుకునే కుట్ర. అన్ని రంగాలలో తెలంగాణ ప్రగతిని దెబ్బతీసి .. ఇప్పుడు తీరిగ్గా ఆదాయం కోసం మద్యం అమ్మకాలను నమ్ముకున్న అసమర్థ కాంగ్రెస్ సర్కార్.

ఏడాది క్రితం సగటున ఒక వ్యక్తి మద్యం కోసం చేసే ఖర్చు రూ.897. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో సగటున ఒక వ్యక్తి మద్యం మీద చేస్తున్న ఖర్చు రూ.1623కు పెరిగింది. లైసెన్స్ గడువు మూడేళ్లకు పెంచి, ధరఖాస్తు ధర రూ.3 లక్షలకు పెంచాలని నిర్ణయం. నాడు మద్యం అమ్మకాలపై విమర్శలు, నేడు అధికారం దక్కించుకుని ఆదాయం కోసం మద్యం అమ్మకాలనే నమ్ముకున్న కాంగ్రెస్ సర్కార్. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం. పాలన గాలికి.. ప్రగతి కాటికి" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# రాష్ట్రంలో వర్షాలకు బ్రేక్.. ఎప్పటి దాకా కురిసే ఛాన్స్ లేదంటే..



**హైదరాబాద్ పెన్ పవర్:** నిన్నమొన్నటి వరకూ ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలకు బ్రేక్ పడింది. వారం నుంచి పది రోజులు పాటు రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం లేదని వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనాలు, ద్రోణులు కనిపించడం లేదని ఐఎండీ పేర్కొంది. ఈ ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలకు బ్రేక్ పడనుంది. ఎండ తీవ్రత మళ్ళీ పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేయడం గమనార్హం. అయితే.. ఎండల వల్ల క్యూమిలోనింబస్ మేఘాలు ఏర్పడి సాయంత్రం సమయంలో అక్కడక్కడ చిరు జల్లులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. రాష్ట్రంలో మూడు రోజుల పాటు వర్షాలు దంచికొట్టాయి. రెండు మూడు రోజులుగా కురిసిన భారీ, అతి భారీ వర్షాలతో దాదాపు లోటు వర్షపాతమంతా కవర్ అయిపోయింది. బుధవారం రాత్రి (23-07-2025) పలు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు పడ్డాయి. ముఖ్యంగా కుమ్రం భీమ్ ఆసిఫాబాద్, ములుగు, కరీంనగర్ జిల్లాల్లో కుంభవృష్టి కురిసింది. కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే అత్యంత భారీ వర్షం కురిసింది. అత్యధికంగా కుమ్రం భీం జిల్లా బెజ్జూరులో 23.7 సెంటీ మీటర్ల వర్షం కురిసింది.

ములుగు జిల్లా వెంకటాపురంలో 21.9 సెంటీ మీటర్లు, కరీంనగర్ జిల్లా పోచంపల్లిలో 14.5, కరీంనగర్?లో 12.6, ములుగు జిల్లా మంగపేటలో 12.5, మల్లంపల్లిలో 11.9, కరీంనగర్ జిల్లా మంగిపల్లిలో 11.6, హనుమకొండ జిల్లా మరిపల్లిగూడెంలో 11.3 సెంటీమీటర్ల

చొప్పున వర్షపాతం నమోదైంది. ఎగువన మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణా పరీవాహకంలో వరదలు కొనసాగుతున్నాయి. కర్నాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్?తో పాటు జూరాల, శ్రీశైలం ప్రాజెక్టులు కూడా నిండిపోయాయి.

## భారత రోడ్లపై టెస్లా కార్ తప్పులు.. సాఫ్ట్‌వేర్ 'దేశిపై' చేయాలన్న ఓనర్..




**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ దిగ్గజం టెస్లా కొన్ని రోజుల కిందట తన మొదటి భారతీయ షోరూం ముంబైలో ఓపెన్ చేసింది. ముందుగా భారత మార్కెట్లలోకి సంస్థ తన మోడల్ వై కార్లను అమ్మకానికి అందుబాటులోకి తీసుకొచ్చింది. విదేశాల నుంచి దీనిని దిగుమతి చేసుకోవటంతో బయటి మార్కెట్ల కంటే ఈ టెస్లా కార్ల రేటు భారతదేశంలో డబుల్ అయ్యింది. తాజాగా ముంబై రోడ్లపై టెస్లా వై మోడల్ కొనుగోలు చేసిన ఒక యజమాని తాను డ్రైవ్ చేస్తున్నప్పటి వీడియోను సోషల్ మీడియాలో పంచుకోవటం ప్రస్తుతం వైరల్ అయ్యింది. వాస్తవానికి టెస్లా కార్లలో ఉండే అడ్వాన్స్ డ్రైవింగ్ ఫీచర్ కింద కారులో ఉన్న డ్రైవింగ్ చేసే వ్యక్తికి తన సెన్సార్ల ద్వారా చుట్టుపక్కల ఉన్న వాహనాల వివరాలను స్కీన్ మీద పంచుకుంటుంది. ఉదాహరణకు టెస్లా కారుకు చుట్టుపక్కన ఉన్న కార్లు, బైక్స్, ట్రక్స్ వంటి వాహనాలను స్కీన్ మీద డిస్ప్లే చేస్తుంటుంది. అయితే ఇండియా రోడ్లపై టెస్లా టెక్నాలజీ కొన్ని మార్పులు చేయాల్సిన అవసరం ఉందని ఇది సూచిస్తోంది. ముంబై రోడ్లపై డ్రైవ్ చేస్తున్న సమయంలో తన కారు చుట్టుపక్కల ఉన్న ఆటోలను కూడా టెస్లా సాఫ్ట్ వేర్ స్కూటర్లుగా చూపుతోందని సదరు వ్యక్తి వీడియోలో పంచుకున్నారు. భారత రోడ్లపై ఉన్న వాహనాలకు అనుగుణంగా కంపెనీ తన ఫీచర్లను కొంత మార్పులకు గురిచేయాల్సి ఉందంటూ సూచించారు. లోకల్ బాషలో చెప్పాలంటే టెస్లా ఫీచర్లను కొంత దేశిపై చేయాలని అన్నారు. టెస్లా తన ఓఎస్ లో దీనికి సంబంధించిన మార్పులు చేయటం కీలకంగా సదరు వ్యక్తి సూచించారు. అయితే దీనిపై కంపెనీ ఇప్పటి వరకు స్పందించటం లేదా మార్పులు చేస్తామని ప్రకటించటం లాంటి ప్రకటన చేయలేదు. కానీ భారత్ లో రోడ్లపై ఎక్కువగా ఆటోరిక్షాలు ఉంటాయి కాబట్టి ఈ మార్పు చాలా ముఖ్యమైనదిగా టెస్లా లవర్స్ కోరుతున్నారు.

## ఏడేళ్లుగా సహజీవనం చేస్తూ యువకుడు నిరాకరించడంతో.. సూర్యాపేట జిల్లాలో యువతి ఆత్మహత్యా యత్నం



**హైదరాబాద్ పెన్ పవర్:** సూర్యాపేట జిల్లాలో మహిళ ఆత్మహత్యకు ప్రయత్నించడం సంచలనంగా మారింది. గత ఏడేళ్లుగా సహజీవనం చేస్తూ ఇటీవల యువకుడు నిరాకరించడంతో మహిళ సూసైడ్ అటెంప్ట్ చేసింది. ఇంట్లోకి తీసుకువెళ్లడానికి నిరాకరించడంతో మనస్తాపంతో ఆత్మహత్యాయత్నం చేసింది. వివరాల్లోకి వెళ్తే.. కోదాడ మున్సిపాలిటీ కోమరబండలో యువకుడి ఇంటిముందు పెట్రోల్ పోసుకొని మహిళ ఆత్మహత్యాయత్నం చేసింది. గత రెండు రోజులుగా యువకుడి మహేష్ ఇంటి ముందు ధర్నా చేస్తున్న యువతి.. ఆత్మహత్యకు ప్రయత్నించింది. తనను మహేష్ మోసం చేశాడు అంటూ యువకుడి ఇంటి ముందు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న రూరల్ పోలీస్ సిబ్బంది.. యువతిని బలవంతంగా బలవంతంగా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్య చికిత్స అందించి ఆమెకు కౌన్సిలింగ్ ఇచ్చారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# చరిత్ర సృష్టించిన దివ్య దేశ్‌ముఖ్..19 ఏళ్లకే FIDE మహిళల ప్రపంచ కప్ సొంతం




**హైదరాబాద్ పెన్ పవర్:**భారత చెస్ క్రీడాకారిణి దివ్య దేశ్‌ముఖ్ 19 ఏళ్ళ వయసులో ఫిడే మహిళల ప్రపంచ కప్ 2025ను గెలుచుకుని చరిత్ర సృష్టించింది. నాగ్‌పూర్‌కు చెందిన ఈ మహిళ సోమవారం (జూలై 28) జార్జియాలోని బటుమిలో జరిగిన మ్యాచ్ లో సహచర భారత ప్లేయర్ కోనేరు హంపీని ఓడించి గ్రాండ్‌మాస్టర్‌గా నిలిచింది. అనుభవజ్ఞురాలు కోనేరు హంపిని ఫైనల్‌లో టైబ్రేక్‌ల ద్వారా ఓడించడం విశేషం. ఈ విజయంతో దివ్య గ్రాండ్‌మాస్టర్ గెలుచుకున్న నాలుగో మహిళగా నిలిచింది. ఓవరాల్ గా ఇండియాలో 88వ గ్రాండ్‌మాస్టర్‌గా అవతరించింది. శనివారం (జూలై 26), ఆదివారం (జూలై 27) జరిగిన రెండు క్లాసికల్ గేమ్‌లు డ్రాగా ముగిసిన తర్వాత దివ్య దేశ్‌ముఖ్ విజయం ఖాయమైంది. సోమవారం (జూలై 28) ముగిసిన ఈ పోరులో దివ్య రెండుసార్లు ప్రపంచ రాపిడ్ ఛాంపియన్ కోనేరు హంపీని 2.5-1.5 తేడాతో అధిగమించి విజయం సాధించింది. ఆమె విజయాన్ని అంతర్జాతీయ చెస్ సమాఖ్య తమ అధికారిక ఎక్స్ లో ఈ విధంగా రాసుకొచ్చింది. “కేవలం 19 ఏళ్ల దివ్య దేశ్‌ముఖ్ 2025 ఫిడే మహిళల ప్రపంచ కప్ విజేత!” అని రాసింది. ఈ విజయంతో నాగ్‌పూర్‌కు చెందిన ఈ చెస్ క్రీడాకారిణి వచ్చే ఏడాది జరిగే క్యాండిడేట్స్ టోర్నమెంట్‌లో స్థానం సంపాదించింది.

విజయం తర్వాత దివ్య తన ఎమోషన్స్ కంట్రోల్ చేసుకోలేకపోయింది. పక్కనే ఉన్న ఆమె తల్లిని కౌగిలించుకొని గట్టిగా ఏడ్చేసింది. “నేను ఈ విధంగా గ్రాండ్‌మాస్టర్ టైటిల్‌ను పొందడం విధి అని నేను అనుకుంటున్నాను” అని దివ్య తన విజయం తర్వాత భావోద్వేగంతో చెప్పింది.

# ఆధ్యాత్మికం: రావణుడి మరణానికి కారణం... ఆయన ఇంద్రియాల శాపమే

**హైదరాబాద్ పెన్ పవర్:** రావణాసురుడు.. అత్యంత శక్తిమంతుడు.. ఆయనకు ఉన్న తపశ్శక్తి అంతా ఇంతా కాదు.. ఏక కాలంలో నూరు శివలింగాలకు అర్చన చేసే అంత శక్తి ఉంది. అయినా ఏం లాభం ఒక మానవుడి చేతిలో మరణించాడు. అయితే సీతను అపహరించడం వలన రాముడు చంపాడని అందరూ అనుకుంటారు. కాని రావణాసురుడి మరణానికి కారణం.. ఆయన ఇంద్రియాలే పగబట్టాయని .. రావణాసురుడు మరణించే సమయంలో ఆయన భార్య మండోదరి చెప్పిందని పురాణాలు చెబుతున్నాయి... ఇంకా రావణుడితో ఏమని మాట్లాడిందో తెలుసుకుందాం... .

త్రేతా యుగంలో రావణాసురుడిని .. శ్రీరామ చంద్రుడు యుద్ధంలో చంపాడని రామాయణం చెబుతోంది. అయితే లంకాధిపతి రావణుడు చనిపోయేటప్పుడు.. అవసాన దశలో ఉండగా.. ఆయన భార్య మండోదరి మేలి ముసుగు తీసి వచ్చి .. రావణుడితో కొన్ని సత్యాలు మాట్లాడిందని పురాణాలు చెబుతున్నాయి.

రావణాసుడు చనిపోయే సమయంలో అక్కడికి మేలి ముసుగు తీసేసి పరిగెత్తుకుంటూ రావణుడి పట్టమహిషి అయిన మండోదరి వచ్చి, రావణుడిని కౌగలించుకొని “ఇవ్వాళ నేను మేలి ముసుగు లేకుండా పరిగెత్తుకొచ్చానని కోపం తెచ్చుకోకు, నువ్వు దేవతలందరినీ ఓడించావు, ఎందరినో తరిమికొట్టావు, దుర్భేద్యమైన కాంచన లంకని నిర్మించావు. 10 తలలతో 20 చేతులతో ప్రకాశించావు... గొప్ప తపస్సు చేసి చివరికి ఒక మనుష్యుడి చేతిలో మరణించావు. గతంలో





హనుమంతుడు ఈ సముద్రాన్ని దాటి నీ పది తలకాయలు ఇప్పుడే గిల్లేస్తాను... కాని రాముడు నిన్ను చంపుతానని ప్రతిజ్ఞ చేశాడు కనుక వదిలేస్తున్నాను అని, లంకని కాల్చి వెళ్ళిపోయాడు. ఒక్కడే అలా వచ్చి లంకని నాశనం చేసి వెళ్ళిపోయినా నీ మనస్సులో శంక కలగలేదు. నీ జీవితానికి ప్రమాదం వస్తుందని నువ్వు ఆలోచించలేదు. కోతులంటే చపల బుద్ధికి పెట్టింది పేరు, అలాంటి కొన్ని కోట్ల కోతుల్ని రాముడు వెంట పెట్టుకుని సముద్రానికి సేతువు కట్టించి దాటి వచ్చాడు.. అప్పుడైనా నీకు అనుమానం రాలేదా. ... ఒక మనుష్యుడైన రాముడి చేతిలో చనిపోయావా అని పక్కకి తిరిగి రాముడిని చూసింది.

రాముడిని చూడగానే ఈయన మనుష్యుడు కాదు, సనాతనమైన పరమాత్మ. నిన్ను నిగ్రహించడానికి వచ్చిన శ్రీ మహావిష్ణువు, దేవతలందరినీ వానర రూపాలు ధరింపచేసి, వాళ్ళని వెంట బెట్టుకుని, శంఖ చక్ర గదా పద్మములను పట్టుకున్న శ్రీ మహావిష్ణువు వచ్చాడు. రాముడిని ఎన్ని సార్లు చూసినా ...వచ్చింది విష్ణువు అని నీకు ఎందుకు అర్థం కాలేదు... రావణా! నువ్వు రాముడి చేత సంహరింపబడ్డావని లోకము అనుకుంటుంది. కాని అందుకు కాదు.. నువ్వు ఎందువలన చనిపోయావో నాకు తెలుసు. ..

నిన్ను సీతాదేవిని అపహరించవద్దని నీ ఇంద్రియాలన్ని చెబుతున్నా.. లెక్క చేయలేదు. నీకున్న తపశ్శక్తితో నీ ఇంద్రియాలని బలవంతంగా తొక్కిపెట్టావు. అప్పుడు నీ ఇంద్రియాలు నీ మీద పగబట్టాయి. నీవు ఓ స్త్రీ కారణంగా...ద

మానవ రూపంలో ఉన్న విష్ణుమూర్తి చేతిలో నీవు మరణిస్తావు.. అని నీ ఇంద్రియాలే నీకు శాపం పెట్టాయి. అందుకని నిన్ను చంపింది రాముడు కాదు, నీ ఇంద్రియాలే నిన్ను చంపాయి.

ఒక్కసారి కామం పుట్టింది అనడానికి నీ విషయంలో ఆస్కారం లేదు. మహా సౌందర్యరాసులైన భార్యలు నీకు కొన్ని వేల మంది ఉన్నారు. వారితో నువ్వు ఎవరితో క్రీడించినా నీ కామము అదుపులో ఉంటుంది.కాని నీ ఇంద్రియాలు ఇచ్చిన శాపం వలన ఎక్కడో అరణ్యంలో ఉన్న సీతమ్మ మీద కామం పుట్టి ఆవిడని నువ్వు అనుభవించాలనే కోరిక పుట్టింది. నువ్వు, నీ రాజ్యము, నీ వారు భ్రష్టు పట్టడం కోసం నీకు ఆ కోరిక పుట్టింది. నీతో పాటు మేము కూడా ఇబ్బందులు పడుతున్నాము.

అయ్యో! నీకు సీతమ్మ ఎవరో అర్థం కాలేదు, ఆవిడ రోహిణి కన్నా, అరుంధతి కన్నా గొప్పది. తన భర్తని అనుసరించి వచ్చిన ఇల్లాలిని ఒంటరిగా ఉన్నప్పుడు ఎత్తుకొచ్చావు. ఆ తల్లి తేజస్సు నిన్ను కాల్చింది. నీకు ఎన్నోసార్లు చెప్పాను, ఆ తల్లిని తేవడం వలన నువ్వు పొందే సుఖం ఏమి లేదు... నాశనం అయిపోతావని చెప్పాను. నువ్వు చేసుకున్న పూర్వ పుణ్యముల వలన కాంచన లంకని అనుభవించావు. ఎన్నో సుఖాలు పొందావు. కాని సీతమ్మని తీసుకొని వచ్చి ఇంట్లో పెట్టడం వలన ఆ పాపాన్ని అనుభవించాల్సి వచ్చింది.... పడిపోయావు. విభీషణుడు పుణ్యాలు చేశాడు, సీతమ్మ ఎవరో తెలుసుకున్నాడు, ఆ పుణ్య ఫలం విభీషణుడికి అనుభవంలోకి వచ్చింది, బతికిపోయాడు.

రావణా! సీత నాకన్నా గొప్ప కులంలో పుట్టిందా.. నాకన్నా గొప్ప రూపవతా, నాకన్నా గొప్ప దాక్షిణ్యం ఉన్నదా, సీత నాకన్నా ఎందులో గొప్పది? కాని నీ దురదృష్టం, నాకన్నా సీత నీకు గొప్పదిలా కనపడింది. నా తండ్రి దానవ రాజైన మయుడు, నా భర్త లోకములను గెలిచిన రావణుడు,

నా కుమారుడు ఇంద్రుడిని జయించిన మేఘనాధుడు, నేనున్నది కాంచన లంకలో అని అహంకరించాను, కాని ఇది నిలబడలేదు, అబద్ధమయిపోయింది. నాకు ఇప్పుడు కొడుకు లేడు, భర్త లేడు, రాజ్యం లేదు, బంధువులు లేరు, నీకు తలకొరివి పెట్టడానికి ఒక్క కొడుకూ లేడు. నువ్వు మహాపాతకం చెయ్యడం వలన 10 రోజులలో నా పరిస్థితి ఇలా అయిపోయింది. మహా పతివ్రత అయిన స్త్రీ ఏ ఇంటికన్నా వచ్చి కన్నీరు పెడితే, ఆ కన్నీరు కిందపడితే, ఆ ఇల్లు నాశనమయిపోతుంది” అని బాధపడింది.